నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 4 మే 2023

వేసవి శిబిరాలతోనే ప్రతిభగల క్రీడాకారులు



మహబూబ్ నగర్ : వేసవి క్రీడా శిక్షణా శిబిరాలతో ప్రతిభావంతు గల క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సౌత్ జోన్ ఇన్చార్జీ ప్రేమకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీ టీసీఏ క్యాంప్ లో బుధవారంఉచిత వేసవి క్రికెట్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ ఔత్సాహిక క్రీడాకారులకు క్రికెట్లో మెళకువులు నేర్పించారు. అనంతరం ప్రేమకుమార్ మాట్లాడుతూ క్రికెట్ క్రీడాకారులకు టీసీఏ ఒక వేదికలా ఉపయోగపడుతున్నదని అన్నారు. గత ఆరేళ్ల నుంచి జిల్లా కేంద్రంలో లిటీసీఏ అధ్వర్యంలో వేసవి ఉచిత శిక్షణా క్రికెట్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లి శిబిరంలో లిఅండర్-12, అండర్-14. అండర్-16, అండర్-19, అండర్-23లి , విభాగాల క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందజేస్తామని తెలిపారు. అసక్తిగల క్రీడాకారులు వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు అనిల్ కుమార్, గోపీనాథ్, దినేష్, ఫిరోజ్, ఆనంద్, భాను పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం జిల్లా కేంద్రానికి టీఆర్ఎస్ యువ నాయ కుడు ఎండి.ఇమ్రాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా చల్లాకు పూలబొకె అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన పులి శిల్పేష్, వెంకట్రాంరెడ్డి, అతహర్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీలకు కేంద్రం మొండి చెయ్యి

- 2011 జనాభా లెక్కల ప్రకారమే బడ్జెట్
- 6 నెలల నుంచి విడదల కాని నిధులు
- కేంద్ర రాష్ట్రాలు సహకారం లేక సర్పంచులపై భారాలు
- జీతాలు, ఇఎమ్ఐకి నిధులు లేక అప్పుల పాలవుతున్న సర్పంచులు



2011 జనాభాల లెక్కల ప్రకారమే గ్రామాభివృద్ధికి నిధులు ఇస్తున్నారు.ఇప్పుడు జనాభా రెట్టింపు అయ్యింది. వేతనాలు,గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు జరిగే పనులకు ధరలు రెట్టింపు అయ్యాయి. అయిన కేంద్రం 12 ఏండ్లనాడు నిర్ణయించిన బడ్జెట్‌నే ఇవ్వడం వల్ల అభివృద్ధి కుంటుబడుతోంది. కేంద్రం ఇచ్చే బడ్జెట్ సైతం సక్రమంగా రావడం లేదు. 10 నెలలు కావస్తున్నా... నిర్ణయించిన నిధులు ఇవ్వకపోవడంతో సిబ్బంది వేతనాలు, ఇఎమ్ఐ, విద్యుత్ బిల్లులు చెల్లించలేక సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. నేడు గ్రామాలకు నిధులు కెటాయించి అభివృద్ధిచేయడంలో వివక్ష చూపుతున్నారని పలు నాయకులు విమర్శించారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 1692 గ్రామ పంచాయితీలున్నాయి. జనాభా 45 లక్షలకు పెరిగింది. అయితే 30 లక్షల జనాభాకు మాత్రమే కేంద్రం నిధులు ఇస్తోంది. లెక్కలు లేవన్న కారణంతో కేంద్రంతో పాటు రాష్ట్రం సైతం నిధుల కెటాయింపులో వివక్ష చూపుతున్నారు.

ఇప్పటికీ బిల్లులు రాలేదు.

కేంద్రం నిదులు ఇవ్వకుండా సతాయిస్తోంది. పనులు చేసిన ఎస్ఆర్ఇజిఎస్ పనులకు బిల్లులు లేవు. కల్లాలు నిర్మించి ఏడాది అవుతోంది. ఇప్పటికీ బిల్లులు రాలేదు. అధికారం ఉంటే సరిపోదు. ఆమదాని కూడా ఉండాలి.అప్పుడే ప్రజలతో మాట పోకుండా ఉంటుంది.

ఈశ్వరయ్య, నడిగడ్డ సర్పంచు, తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్

విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఇఎమ్ఐకే సరిపోతున్నాయి

ప్రతినెల మొత్తం ఖర్చులు రూ.లక్షదాటుతోంది. ట్రాక్టర్ ఇఎమ్, విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నాం. 10 నెలలుగా కేంద్రం బడ్జెట్ ఇవ్వడం లేదు. మా పంచాయితీకి ఇంకా రూ. లక్షా 90వేలు రావాలి. ఏమైనా జనరల్ ఫండ్స్ ఉంటే వాడుతున్నాం.గ్రామంలో ఇండ్లు, ప్లాట్లు, వ్యవసాయ పొలాలు ఎవరైనా అమ్మినా కొనుగోలు చేసినా వచ్చే ఆదాయంతోనే పూట గడిపిస్తున్నాం.

ఐల భాస్కర్‌గౌడ్,
తాళ్లపల్లి, తెలకపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లేదు.

కేంద్రం ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సైతం బడ్జెట్‌ను నిలిపేసింది. ఇప్పటికే 10 నెలల నుండి డబ్జెట్ రాకుంటే గ్రామాల అభివృద్ధి ఎలా జరపాలి. చేసిన పనులకు రూ. 23 లక్షల బిల్లులు రావాలి. శ్మశన వాటికకు 4 లక్షలు, క్రీడా ప్రాంగణానికి 4.60 లక్షలు రావాలి. నిధులు రాక ప్రయివేటు అప్పులు తెచ్చి పనులు చేశాం. ఇప్పుడు వచ్చే డబ్బులు మిత్తికి కూడా సరిపోవడం లేదు.

జంగయ్య సర్పంచు, తీగలపల్లి నవాబ్‌పేట మండలం, మహబూబ్‌నగర్ జిల్లా

కేంద్రం నిధులు పెంచాలి

ఇప్పటికే 40 లక్షలు అప్పులు చేసి అభివృద్ధి చేశాను. గ్రామాలపై కేంద్రం చిన్న చూపు చూస్తోంది. నిధులు పెంచదు....ఇచ్చే నిధులు సైతం సమక్రంగా ఇవ్వదు. మాకు జనరల్ ఫండ్స్ నుంచి ఇఎమ్ఐ విద్యుత్ వేతనాలు చెల్లిస్తున్నాం. సొంత డబ్బులతో పాటు ఇతరుల దగ్గర అప్పులు తెచ్చి పనులు చేస్తున్నాం.

రాజేశ్వర్‌రెడ్డి, గొల్లపల్లి, జడ్చర్ల మండలం

రాష్ట్ర అభివృద్ధి చేసినందునే మా గ్రామానికి జాతీయ ఆవార్డు



అభివృద్ధిలో మేము ఎక్కడా రాజీ పడలేదు.అందుకే కేంద్రం మా గ్రామానికి రూ. కోటి అవార్డు అంద జేసింది. వృద్దులు, విడో ఫింఛన్లు ఇవ్వడం,వికలాంగులకు ఫించన్లు నూటికి నూరు శాతం అందజేశాం. రోడ్ల పరిశుభ్రత, గ్రీన్ అండ్ క్లీన్, వ్యర్థ పదార్థాల నుంచి కంపోజ్ తయారు చేయడం వంటి పనులు చేయడం ద్వారానే మాకు జాతీయ ఆవార్డు వచ్చింది.

మానస,కొనగట్టుపల్లి గ్రామం, హన్వాడ

మొక్కలు నాటండి : ఎంపీడీవో

నవతెలంగాణ -బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు భూమి నానడంతో రోడ్డు ఇరుపక్కల బంజరు భూములలో నర్సరీలలో పెంచిన మొక్కలను తీసుకువెళ్లి నాటాలని ఆయా గ్రామాల సర్పంచులకు మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు బుధవారం తెలిపారు.గ్రామ కార్యదర్శిలు సమ్మె కారణంగా ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీసులలో పనిచేస్తున్న ఒక్కొక్క అధికారికి నాలుగు గ్రామాల చొప్పున అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం పనులు ఎక్కడ ఆగకూడదని ఆయన అన్నారు.ఇప్పటికే రోడ్డు ఇరుపక్కల చనిపోయిన మొక్క స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలని ఆయన సూచించారు.

జాతీయ సమగ్ర యువజన విధానం ప్రకటించాలి : ఏఐవైఎఫ్

మహబూబ్ నగర్ : ఏట రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాట తప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే జాతీయ సమగ్ర యువజన విధానం ప్రకటించాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయం ఎదుట అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 64వ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని యువజన హక్కుల పతాక ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్, కే.నవీన్, ఎం.రమేష్,కృష్ణ, వెంకట్ రాములు, పవన్, శివ శంకర్, తిరుపతి, శివప్రసాద్, రమేష్, గూడుబాషా అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలకు తుట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కార్మికులు పోరాడి సాధించు కున్న చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తుట్లు పొడుస్తుదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ .సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ లు అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం వారోత్తవల సందర్భంగా చిన్న చింతకుంట మండల్ అమ్మాపూర్ లో మేడే సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతు భగవంతు వెంకటేష్ శివానిల కురుమూర్తి మేస్త్రి శ్రీను మైబుస్ కార్మికులు పాల్గొన్నారు.

వివాహాలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

బాలానగర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీలో కావలి యాదయ్య కూతురు దీపిక వి,కొత్త జంగయ్య కూతురు మాధవి వివాహానికి మల్లెపల్లి తిరుమలయ్య కుంట తండా చెందిన శిరీష వివాహానికి 10000 రూపాయలు. చిన్న వెల్లి తిరుమలాపూర్ కావలి అనసూయ కూతురుకి వివాహ వేడుకకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి యువసేన సభ్యులు బుధవారం యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనాయకుల, టిఆర్ఎస్ పార్ట పార్టీ యువనేత ద్వారా చించోడ్ అభిమన్యు రెడ్డిఅందజేశారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఇస్తారయ్య, ఎన్నం కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కావలి విష్ణు, ప్రభాకర్, యాదయ్య, చుక్క మల్లేష్, కావలి రాజు, మల్లయ్య రవి, రాములు, నర్సింహులు, నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కళాభవన నిర్మాణానికి స్థలం పరిశీలన

మిడ్జిల్ : అంబేద్కర్ కళాభవన నిర్మాణానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ రాజీవ్ రెడ్డి సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి తో కలిసి మండల కేంద్రంలో స్థలం పరిశీలించారు. . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాలు, మాజీ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, వార్డు మెంబర్ గోపాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్,సురేష్ పంచాయతీ సెక్రెటరీ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పాలనలో ఆహార భద్రత మహిళా సాధికారత

మహబూబ్ నగర్ : నందమూరి ఎన్టీ రామారావు పాలనలోని ఉమ్మడి రాష్ట్రంలో ఆహార భద్రత మహిళా సాధికారత సాధించబడిందని తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాలులు మినీ మహానాడు నిర్వహించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మెట్టుగాడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆయన ప్రసంగించారు. నందమూరి తారకరామారావు తెలుగు వారి ఆత్మగౌరవం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింప చేసిన మహానుభావుడు వారు గుర్తు చేశారు. పటేల్ పట్వారీ వ్యవస్థ ను రద్దు చేసి సబ్బండ కులాలకు రాజ్యాధికారం పొందే హక్కు ను కల్పించి న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలి

మిడ్జిల్ : జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారని ఎంపీపీ సుదర్శన్, తాహసీల్దార్ రాజీవ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బాలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా జర్నలిస్టులందరికీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్ కుమార్ మాదిగ, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, ఎంపీపీ సుదర్శన్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ, బి.ఆర్.ఎస్ మిడ్జిల్ టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్, వార్డ్ నెంబర్ గోపాల్, జర్నలిస్టులు రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాసులు, భీమ్రాజు, కేశవులు, నిస్సార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సింగమ్మగూడా తండాలో 'కంటి వెలుగు '

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడా తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ సభవత్. చాందినర్సింహా నాయక్ ,ఉప సర్పంచ్ దాత్రు నాయక్ , ఎంపీటీసీ సునీత శ్రీనివాసులు ప్రారభించారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ రాథోడ్ ,జడ్పీటీసీ మోహన్ నాయక్ ,బాబ్యు నాయక్,రాములు నాయక్,గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్ ,సర్పంచ్ తనయుడు శ్రీనివాస్, శివకుమార్, వినోద్ కుమార్, గోవర్ధన్, కంటి వైద్యులు ఏఎన్ఎం సుజాత మేడం గారు,వెంకటేష్ ", గ్రామ వార్డుసభ్యులు , ఆశా కార్యకర్త సంతోష రాణి, స్థానిక అంగన్వాడి టీచర్ సరోజ, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

మిడ్జిల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె న్యాయబద్ధమైనదని కేసీఆర్ జెపిఎస్ కార్యదర్శులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల సమన్వయకర్త అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల ఆరో రోజు సమ్మెకు చేరింది.ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అక్కులు అడిగితే కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, ఎంపీటీసీ నరసింహ,మున్ననూరు సర్పంచి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఇమ్రాన్, మధు కుమార్, వెంకటేష్ ,విజయలక్ష్మి, ప్రీతి, లాలూ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పతి ఎస్పీ తనిఖీ



మహబూబ్‌నగర్ : ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్స్ వార్డ్ , సఖి సెంటర్లలోని సెక్యూరిటీ పరమైన ఏర్పాట్లను, సీసీ కెమెరా లను జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు పనిచేయని వాటిని సక్రమంగా పనిచేసేటట్లు త్వరగా రిపేర్ చేయించమని మరియు సెక్యూరిటీ నిర్వహిస్తున్న వారిని సక్రమంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సఖి కేంద్రం యొక్క పని తీరుని పరిశీలించి, వచ్చిన వారికీ ఎలా కౌన్సిలింగ్ చేస్తారో అక్కడి అధికారులని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం నందు ఆర్ఎం.ఓ లక్ష్మణ్, డీఎస్పీ మహేష్ గారు, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ మరియు ట్రాఫిక్ సిఐలు పాల్గొన్నారు.

శరత్ కుమార్ రెడ్డి సేవలు మరువలేనివి



మహమ్మదాబాద్ : మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన శివ గంగా కళ్యాణ వీధి నాటకానికి తనవంతు సహాయంగా పరిగి నియోజ కవర్గ బిజెపి నాయకుడు... కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో తను అనుచరుల ద్వారా శివ గంగా కళ్యాణ వీధి నాటకానికి 11,000 వేల రూపాయలు వీధి నాటకానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సురేష్,చౌదరి శ్రీనివాసులు, నరసింహారెడ్డి,బోడ కృష్ణయ్య,గండిటి చంద్రయ్య, కే హెచ్ శ్రీశైలం, నీరటి అంజిలయ్య,కొత్తపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

మహబూబ్ నగర్ : కరాటే మార్షల్ ఆర్ట్స్ తో శారీరక దేహ దారుడ్యాం తోపాటు మానసికంగా ఎదగవచ్చని మున్సిపల్ చైర్మన్ కేసి. నర్సింలు అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత 25వ కరాటే శిక్షణ శిబిరం పోస్టర్లను బుధవారం తన నివాసంలో చైర్మన్ ఆవిష్కరించారు. వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న మాస్టర్ జహంగిర్ పాషా ఖాద్రీని అభినందించారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 24 ఏళ్లుగా క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో ఈ ఏడాది ఈనెల 7వ తేదీ నుంచి వచ్చేనెల 4 వరకు 25వ (సిల్వర్ జూబ్లీ) ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మిగతా వివరాల కోసం 9849301171 నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ వైస్ చైర్మన్ రఫీక్ పటేల్, కార్యదర్శి అబ్దుల్ జకీ, ఉపాధ్యక్షులు చెన్న వీరయ్య, బాలు మహేందర్ నాయక్, మహ్మద్ హమీద్ అలీ, బ్లాక్ బెల్టు విద్యార్థులు అర్ష జమీల్, ఉజ్జేఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

హనుమాన్ గుడి ప్రారంభోత్సవం

రాజాపూర్ : మండలంలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీలో గల నర్సంపల్లి తండాలో హనుమాన గూడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా, లక్ష్మారెడ్డి పూజ చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింలు, ఉప సర్పంచ్ శంకర్ నాయక్ వార్డు సభ్యులు సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొని అన్నదాతకు అండగా నిలుస్తాం : మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వర్షాల వల్ల తడిసిపోయిన రైతుల ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని సీఎం కేసీఆర్ రైతులకు భరోసా ఇచ్చారని కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో, ఎదిర సమీపంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు... దేశంలో రైతులంటే ప్రేమ ఉన్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని, తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని మంత్రి తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ స్థాయి రైతు సంక్షేమ కార్యక్రమాలు ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. సాధ్యమైనంత త్వరగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి కాలువల ద్వారా నీటిని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వైస్ చైర్మన్ కే వెంకటయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, దివిటిపల్లి సర్పంచ్ జరీనా, నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా ధర్మాపూర్ సమీపంలో ఉన్న ఎస్టీ గురుకులంలో 9వ, తరగతి చదువుతున్న కె తులసి వచ్చే నెలలో తైవాన్ లో జరిగే అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైంది. అయితే తులసి పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోగా... వచ్చే నెల 12న అపాయింట్ మెంట్ వచ్చింది. కానీ ఆమె తైవాన్ వెళ్లాల్సిన విమానం మాత్రం 10వ తేదీనే ఉందని అధికారులు తెలిపారు. దీంతో క్రీడా పోటీలకు వెళ్లే అవకాశం రాదేమోనని కలత చెందిన తులసి... ఆమె తండ్రి కిషన్ బుధవారం క్రీడా మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ను కలిసి తమ ఆవేదనను వివరించారు తులసీని అభినందించారు.

జర్నలిస్టుల సమస్యల సాధనకు సమిష్టి ఉద్యమం



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న డబల్ బెడ్ రూమ్‌లు, స్థలాలు కల నెరవేర్చే విధంగా జర్న లిస్టులకు బాసటగా ఉంటూ సమిష్టి ఉద్యమం చేపడతామని కాంగ్రెస్, సీపీఐ(ఎం) ,ధర్మ సమాజ్ పార్టీ,ప్రజా సంఘాల, ఉద్యోగ సంఘాల నాయ కులూ స్పష్టం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం దగ్గర టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పలు పార్టీల నాయకులు , ప్రజా సంఘా ల నాయకులూ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్ , రాష్ట ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఫీ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాలమూరు అభివృద్ధి ఫోరమ్ నాయకుడు మున్నూరు రవి, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రుక్మద్దీన్ ,జిల్లా అధ్యక్షుడు రాములు మహారాజ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, పాలమూరు అధ్యాయన వేదిక జిల్లా కో కన్వీనర్ కేసి వెంకటేశ్వర్లు , బీఎస్పీ నాయకులు,పాలమూరు జేఏసీ కన్వీనర్ బంతిని రాము ,గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భారత్‌కుమార్, ఎస్ఎస్ఐ పీయుకో కన్వీనర్ ఆంజనేయులు,ఎంఎస్ఎఫ్ పియు అధికార ప్రతినిధి మీసాల గణేష్ మాదిగ ఎస్ఎస్ యు పియు అధ్యక్షులు రూప్ సింగ్ నాయక్ టిడబ్ల్యూజేఎఫ్ గండిటి నర్సింలు,జిల్లా కోశాధికారి వేణుగోపాల్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి దాసు,జాతీయ కమిటీ సభ్యులు మొయిజ్,జిల్లా ఉపాధ్యక్షులు సి.ఆనంద్, డివిజన్ అధ్యక్షులు ఖలీమ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు రవికాంత్ పులిజ్వాల, సీనియర్ జర్నలిస్ట్ వేంకటగిరి,ఆనంద్ కుమార్,హైమత్, సుందర్, చెన్నయ్య పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించకపోతే కేటీఆర్ పర్యటన అడ్డుకుంటాం :సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వీవో ఏల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా పర్యటనకు వస్తున్న కేటీఆర్ అడ్డుకుంటామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వివో ఎ ఉద్యోగుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వంటవార్పు చేశారు. అనంతరం ధర్నా చేశారు. సందర్భంగా సీఐటియూ జిల్లా సీనియర్ నాయకులు కే. గోపాల్ మాట్లాడుతూ గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న సమస్యను పరిష్కరించలేదని, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆరో తారీకు అడ్డుకుంటామని అధికారులు స్పందించి ఆయనకు వినతిపత్రం ఇప్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల, రమేష్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలేన్న, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా నాయకురాలు వి పద్మ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు పుష్ప , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురు మూర్తి ,సంఘ నాయకులు వష్యా బేగం, ఆంజ నేయులు, శ్రీలత, జయమ్మ ,రమేష్, రమాదేవి, గౌతమి,వెంకటయ్య ,దేవమని శివలీల ,సరిత ,వెంకటేశు,ధర్మానాయకు, మొగులయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : వీవోఏ లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఐకెపి ఉద్యోగస్తులుగా గుర్తించాలని అర్హులైన వారిని సిసిలుగా ప్రమోషన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వివోఏల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ , మున్నూరు సర్పంచ్ జంగయ్య, మల్లికార్జున్ రెడ్డి, ఆదాము, సత్యం గౌడ్ ,పర్వతాలు, వివో ఏలు వెంకటయ్య, సరిత, దేవమణి ,గీత, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై రైతులు జాగ్రత్తగా ఉండాలి

- ఆధునిక వ్యవసాయం చేయడంతోనే లాభాలు
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

సాన్పిలాంటి వర్షం కాదు సాలుపెట్టు వర్షం ద్వారా భూమి 14 ఇంచులు భూమిని తడిస్తేనే...రైతులు విత్తనాలు వేయాలి. నాలుగైదు ఇంచులు తడిసిన భూమిలో విత్తనాలు వేస్తే...50 శాతం మెలకరాదు. వచ్చినా ఏపుగా పెరిగి ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వదు. ముఖ్యంగా నకిలీ విత్తనాలు, ఎరువులపై రైతులు దృష్టి పెట్టాలి.ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని తెలిస్తే... వెంటనే వ్యవసాయ అధికారులకు పిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మరో నెల రోజుల్లో ఖరీఫ్ ప్రారంభమౌతున్న సమయంలో నవతెలంగాణతో మహబూబ్‌నగర్ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ముఖాముఖి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : ఖరీఫ్ మొదలవుతున్న సమయంలో మీరు రైతులకు ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి ?

వ్యవసాయఅధికారి: మరో పాతిక రోజుల్లో ఖరీఫ్ సాగు ప్రారంభమౌతోంది. అడపా దడప వర్షాలు పడుతున్నాయి.అకాల వర్షాలకు రైతులు దుక్కులను సిద్ధం చేసుకోవాలి.దుక్కులు భూమికి అడ్డంగా దున్నాలి.ఇలా దున్నడం వల్ల వర్షం నీళ్లతో భూమి పదునెక్కుతున్నది. దుక్కులు దున్నడం వల్ల ఉష్ణోగ్రతలకు చీడ పీడలు చనిపోతాయి. క్రిమి కీటకాలు లేకుండా పోతాయి. ఇలా జరిగితే... వేసిన పంటలకు తెగుళ్లు సోకవు. ముఖ్యంగా పంటలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వస్తాయి.

నవతెలంగాణ : విత్తనాల ఎంపిక పట్ల మీ సలహాలు సూచనలు చెప్పండి ?

వ్యవసాయఅధికారి: మే చివరిలో సాగు ప్రారంభమౌతోంది. మొదట కందులు, మొక్క, జొన్నలు, పెసర పత్తి పంటలను విత్తుకోవాలి.మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ మంది వర్షంకంటే ముందుగానే వట్టి దుక్కుల్లోనే విత్తనాలు వేస్తున్నారు.ఇది సరైన పద్ధతి కాదు. వర్షం ఆలస్యం అయితే విత్తనాలు మురిగిపోతాయి.వేసిన విత్తనాలలో 50 శాతం అయినా మొలకెత్తవు. విలువైనా విత్తనాలు చెడిపోతే మరోసారి విత్తడం వల్ల పెట్టుబడి పెరిగిపోతుంది.

నవ తెలంగాణ : విత్తనాల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

వ్యవ : విత్తనాలు లైసన్సు కలిగిన డీలర్ దగ్గరనే కొనుగోలు చేయాలి.ఉద్దెర వస్తున్నాయన్న ఉత్సాహంతో బిల్లులు లేకుండా నాణ్యమైనవని చూడకుండా కొనుగోలు చేయరాదు. ఒక వేల విత్తనాలు ఏకరాణం చేతనైనా మొలకెత్తక పోతే వెంటనే వినియోగ దారుల ఫోరంలో కేసు వేయవచ్చు. పరిహారం సైతం పొందవచ్చు. అందుకే బిల్లు తప్పనిసరిగా ఉండాలి. చినిగిన, ధ్వంసమైన ప్యాకెట్లను కొనుగోలు చేయరాదు. బిల్లులు ఇవ్వకపోతే సమీప వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయవచ్చు. గ్రామానికి గుర్తింపు లేని విత్తనాలు అమ్మె దళారుల నుండి విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోరాదు. ఎవరైనా దళారులు విత్తనాలు అమ్మితే... వెంటనే వ్యవసాయ ,పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయవచ్చు.

నవ : విత్తనం నాటే సమయంలో నాటిన తర్వాత మనం తీసుకోవల్సిన జాగ్రత్తలు ?

వ్యవ : కొందరు విత్తనాలు వేసిన తర్వాత గుంత తీసి ఎరువులు వేస్తున్నారు. అలా చేయడం సరికాదు. విత్తనాలు వేసే సమయంలోనే ఆదే గుంతలో ఎరువులు వేయాలి. అప్పుడే విత్తనం ఏపుగా పెరుగుతోంది. పరుగుల మందులను అవసరం ఉంటేనే వాడాలి. సంబంధిత వ్యవసాయ అధికారులన సలహాలు సూచనలు తీసుకోవాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో 86 క్లస్టర్లు, 86 రైతు వేదికలున్నాయి. 5వేల ఎకరాలకు ఒక విస్తరణ అధికారులున్నారు. మండలానికి ఒక వ్యవసాయ అధికారి ఉన్నారు. ఎల్ల వేలలా వీరి సలహాలు సూచనలు తీసుకొని వ్యవసాయ పంటలను కాపాడుకోవాలి.

నవ : రైతులకు సబ్సిడీలు ఏమైనా ఇస్తున్నారా ?

వ్యవ : ఇప్పటి వరకయితే..ఎటువంటి సబ్సిడీలు లేవు. ఎరువుల విషయంలో కేంద్రమే కంపెనీలకు సబ్సిడీలను ఇస్తోంది. పచ్చిరొట్టకు తప్ప ఇతర ఏ విత్తనాలకు సబ్సిడీలు లేవు. యంత్రాలు, ఇతర రుణాలకు సైతం సబ్సిడీలు ఇవ్వడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మునుముందు సబ్సిడీలు ఇస్తుందో లేదో చూడాలి.

నవ : సాగు మొత్తం ఎంత, మీరు రైతులకు ఇచ్చే సలమాలు సూచనలు ఏమిటి

వ్యవ : మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణ సాగు 3,26,567 ఎకరాలైతే గతేడాది 3,51, 781 ఎకరాలు సాగయ్యింది. ముఖ్యంగా రైతులు సాగు మెలుకవులు పాటించాలి. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి.

తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి



ఆత్మకూర్ : మండలంలోని జూరాలలో సీపీఎం జిల్లా నాయకులు ఎం.డీ జబ్బార్, ఎండీ మహమూద్, జీఎస్ గోపి , ఎస్. రాజు, బుధవారం జూరాల రైతులను కలిశారు. ఈ సందర్భంగా ఎండీ జబ్బార్ మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.జూరాలలో రైతులు కళ్లాల్లో ధాన్యాన్ని గత పది రోజులుగా ఆరబెట్టుకున్నారని అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు జరపకపోవడంతో గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన ప్రకారం మ్యాతర్‌తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని తెలిపారని, అయితే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేదని అన్నారు. ధాన్యానికి 40 కేజీల బస్తాకు ఒక కేజీ తరుగు మాత్రమే తీసుకోవాలన్నారు. హమాలీ ఖర్చులు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 15 రోజుల్లో వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన రైతు లకు ఎకరాకు రూ.20,000వేల నష్టపరిహారం చెల్లించాలని, వాణిజ్య పం టలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులతో పాటు రైతులు మహేష్ ,భీము, రాజు, విశ్వనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మొలకెత్తిన వరిధాన్యం



వీపనగండ్ల : అకాల వర్షాల కారణంగా మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కొనుగోలు కేం ద్రాల్లో వరిధాన్యం తడిసిపోయింది. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని రైతులు వేరు చేసే పనిలో నిమగ్న మయ్యారు. గ్రామాల్లో ఒక్కో రైతు నుంచి క్వింటాల్ నుంచి రెండు క్వింటాళ్ల వరి ధాన్యం తడిసి మొలకెత్తినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మొలక వచ్చిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

ఆత్మకూర్ : మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కే. ప్రశాంత్‌రెడ్డి సూచన మేరకు.. గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ రైతుల పంట పొలాలను పరిశీలించారు. ప్రతి రైతుకు అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా ఎకరాకు రూ.30వేల నుంచి 40వేల వరకూ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు హుజార్, రాములు, ఆటో రవి, ఖాజన్న ,హరీష్ గౌడ్, విష్ణు, బాలకృష్ణారెడ్డి , బోయరాజు , మొబైల్ శివ, రైతుల జగన్ , శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐకి ఘన సన్మానం



కొత్తకోట : మండల కేంద్రానికి గతంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన డీకే మహేశ్వరరావును కొత్తకోట నాయకులు బుధవారం స్వాగతం పలికి శుభా కాంక్షలు తెలిపారు. పూలబొకేతో పాటు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ముందుగా కొత్తకోట అంబ భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి సీఐ బాధ్యతలు స్వీకరించేందుకు వనపర్తికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు పొగాకు విశ్వేశ్వర్, డాక్టర్ పీజే బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ భీమిరెడ్డి, న్యాయవాది నోటరీ రాములు యాదవ్, కౌన్సిలర్ రాములు యాదవ్ , కోఆప్షన్ సభ్యులు వహీద్ , మార్కెట్ డైరెక్టర్ పెంటన్న యాదవ్, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్‌యాదవ్, సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు సుభాష్, సాయిలు యాదవ్ , తిరుపతయ్య , వినోద్, సాగర్ పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం..



కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మంజు నాథరెడ్డిని జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి మున గారి కృష్ణ, మా దిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్‌లు స్వాగతంపలికి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మాజీ మం డల యూత్‌అధ్యక్షులు రా కేష్, కొత్తకోట మున్సిపాలిటీ 14వ వార్డు అధ్య క్షులు కొమ్ము అమర్, టీ ఆర్ఎస్ టౌన్ యూత్‌ప్రధాన కార్యదర్శి జేమ్స్, క ళ్యాణ్,కానయాపల్లిటీఆర్ఎస్ నాయ కులు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ - వనపర్తి

జిల్లా కేంద్రంలోని యాదవ భవనం కమ్యూనిటీ హాల్లో వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్లో వాల్మీకి బోయ ముద్దుబిడ్డలు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానానికి ముఖ్య అతిథులుగా వాల్మీకి సం ఘం రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయుడు, జాతీయ నాయకులు తిరు మలేష్ నాయుడు ముఖ్యపాత్ర పోషించారు. వనపర్తి జిల్లా బార్ అసోసియే షన్ మెంబర్స్ అధ్యక్షులు మోహన్ కుమార్, ఉపాధ్యక్షులు డేగల కృష్ణయ్య అనంతరాజు, ట్రెజరర్‌గా ఎన్నికైనటువంటి మండ్ల ఆంజనేయులు, ఈసీ మెంబెర్ మండ్ల రఘును సన్మానించారు. ఈ కార్యక్రమంలో. బోయ మురళి నాయుడు, సాయిరాం , ఎద్దుల రవి, ఎర్ర రవి, అడ్వకేట్ ఆంజనేయులు, వంశీ నాయుడు ,శేఖర్ రామకృష్ణ, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

నెలాఖరువరకు గడువు పొడిగింపు

కొత్తకోట : జీఓ 58, 59 కింద ఇల్లు కట్టుకొని ప్రభుత్వ భూమి రెగ్యుల రైజేషన్ కోసం దరఖాస్తు గడువు ఈ నెల 31 వరకు ప్రభుత్వం పెంచిందని తాహసీల్దార్ బాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జీవో 58,59 విడుదల చేసి ప్రభుత్వ స్థలంలో ఇండ్లు కట్టు కున్న వారికి అండగా నిలిచిందని అన్నారు. ఇదివరకు ప్రకటించిన గడువు ముగియడంతో ఇంకా దరఖాస్తులు వస్తున్నాయన్న కారణంతో ఈ నెల 31 వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పురస్కారాలు ఉత్తేజాన్నిస్థాయి : జెడ్పీ వైస్‌చైర్మన్



కొత్తకోట : పురస్కారాలు మనిషికి ఉత్తేజాన్నిస్తాయని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. బుధవారం కొత్తకోటలో సాహితీ కళావేదిక ఆధ్వ ర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం నుంచి బసవ పురస్కారం అందుకున్న బైరోజ్ చంద్రశేఖర్‌ను అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేయడం పట్ల వారిలో నూతన ఉత్సాహం ఏర్పడుతుందని అన్నారు. ఆయారంగాల వారు మరింతగా రాణి ంచి ప్రావీణ్యం సంపాదించే ఆస్కారం ఉందన్నారు. సాహితీ వేత్తగా, శిల్పిగా, వ్యాఖ్యాతగా గత మూడు దశాబ్దాలకుపైగా బైరోజ్ చంద్రశేఖర్ ప్రత్యేకతను కనబరుస్తున్నారని అన్నారు. ఆయనకు బసవ పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్ బాబు, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, న్యాయవాది మోహన్ కుమార్, శ్రీనివాసరావు, మధుగౌడ్, బండారు శ్రీనివాసులు, గాయకుడు శివలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలి



వీపనగండ్ల : మండలంలోని బొల్లారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆధార్ కార్డు అప్డేట్ చేసుకునే కార్యక్రమాన్ని ఎంపీడీవో కతలప్ప, సర్పంచ్ పద్మ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామంలో పది సంవత్సరాల క్రితం ఆధార్‌కార్డు పొందినవారు తిరిగి రెన్యువల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అకౌంట్ బుక్ లేదా పాస్ బుక్, పాన్ కార్డుతో వచ్చి ఫింగర్‌పెట్టి ఆధార్ కార్డు రెన్యువల్ చేసుకో వాలని సూచించారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీ లించారు.నర్సరీలలో మొలిచిన కలుపు మొక్కలను తీసి వేయాలని నిర్వాహ కులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది , ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు వినతి



ఆత్మకూరు : అమర చింత మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి రాఘవ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని వాటిలో 600 మంది ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులై ,పై చదువులు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అమరచింత పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అవినాష్ ,చందు, నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

తేమ శాతం వడ్లను కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి



నవతెలంగాణ - వనపర్తి

తేమశాతం ఉన్న వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెద్దగూడెం ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం, సింగల్ విండో వరి కొనుగోలు కేంద్రం, క్రిష్ణగిరి ఐకేపీ వరికొనుగోలు కేంద్రాలను రైతు సం ఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతులు దాదాపు 20 రోజుల క్రితం కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి సెంటర్లో ఆరబోసుకున్న తెమశాతం వచ్చిన కొనుగోలు కేంద్రాల సకాలంలో ఓపెన్ చేయక అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని సెంటర్లలో కాంటాలు అయినా సకాలంలో లారీలు రాక అకాల వర్షానికి వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంటాలు వేసిన వెంబడే లారీలు రాక కాంటావేసిన బ్యాగులు కూడా తడిచాయని ఆవే దన వ్యక్తం చేశారు. తడిచిన బ్యాగులను రైతులు తిప్పివేస్తూ ఎండబెడుతూ నానా ఆవస్తలు పడుతు న్నారన్నారు.ఇప్పటికైనా కొన్ని సెంటర్లలో తేమ శాతం వచ్చిన వడ్లు ఉన్న లారీల సమస్య దృష్టిలో ఉంచుకొని సెంటర్లవాళ్ళుకాంటాలు వేయలేని పరిస్థితి ఉన్నందున తెమ శాతం వచ్చిన వడ్లు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని అధికారులు సెంటర్లు సందర్శిస్తుంటే సమస్యలు తెలుస్తాయన్నారు. కొందరు అధికారులు కొనుగోలు కేంద్రాలలో సమస్యలపై సానుకూలంగా స్పంది స్తున్నారు.. కొందరు మాత్రం మాకెందుకులే అనే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పట ికైనా తేమశాతం వచ్చిన వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయా లని, లారీల సమస్య లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల అకౌంట్లో సకాలంలో డబ్బులు పడే విధంగా చూడాలని జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణయ్య చిన్న కురుమయ్య , వడ్డే కృష్ణయ్య , గోపాల్, రా ములు, బాలస్వామి, శ్రీనివాస్ , రాజు, చిట్టెన్న బుచ్చన్న , మాధవి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఎన్నారై కొత్త కళ్యాణ్‌రావు



చిన్నంబావి : మండలంలోని వెల్టూరు గ్రామానికి తలాపున కృష్ణానది పారుతున్న గత 30 ఏళ్లగా నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు ఎన్నారై కొత్త కళ్యాణ్ రావు, ఎన్ఆర్ఐ సంజయ్ బాజ్పయ్, రాజేష్ మెహతా మరి కొంతమంది సహకారంతో సొంత గ్రామానికి తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంగా కృష్ణానది నీటిని తరలించి గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ రావు అన్నారు. వెల్టూరు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం ఎన్ఆర్ఐ సంజయ్ బాజ్ పాయ్, రాజేష్ మెహతా ల దృష్టికి తీసుకెళ్లగా వెల్టూరు గ్రామంలో ఇంటింటికి తాగు నీటిని అందించడానికి తాము ముందుంటామని అన్నారు. బుధవారం ఎన్నారైలు సంజయ్‌బాజ్‌పామ్, కొత్త కళ్యాణ్ రావు, రాజేష్ మెహతాలు గ్రామ పరిసరాలు, కృష్ణా నది తీరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పో యిన వెల్టూరు గ్రామ ప్రజలకు గత 30 సంవత్స రాలుగా తాగునీటి ఇబ్బందులు నెలకొందని పాల కులు ఎవరూ పట్టించుకోకపోవడంతో పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తూ.. తూ.. మంత్రంగా చర్యలు చేపడుతూ పట్టించుకునే నాథుడు కరువయ్యాడని అన్నారు. గ్రామంలో 800 అడుగుల వరకు భూగర్భ జలాలు అడుగండిపోయాయని ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నదృశ్యాన్ని చూసి తాను చలించి పోయానని అన్నారు. తాను విదేశాల్లో ఉన్నప్పటికీ పుట్టిన గడ్డకు తనవంతు సహాయ, సహకారాలు అందించాలని ఉద్దేశంతో గ్రామంలో ఇప్పటికే ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తు న్నామని అన్నారు.శాశ్వత పరిష్కారంగా తన మిత్రులైన ఎన్నారై ల నుంచి నీటి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామని మరి కొంతమంది ఎన్నారైలు సహకారం అందించడానికి ముందుకు వస్తున్నరని పేర్కొన్నారు. గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణానది నుంచి మోటర్లు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చడానికి తాము ఎల్లవేళలా ముందు ఉంటామని హామీ ఇచ్చారు. సంజయ్ బాజ్పయ్ మాట్లాడుతూ కొత్త కళ్యాణ్ రావు సేవలు తనకు స్ఫూర్తినిచ్చయని, తాను సైతం సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావ డానికి కారణం కళ్యాణ్ రావు అన్నారు. వెల్టూరు గ్రామప్రజలకు శాశ్వత పరిష్కారంగా నీటిని అందిం చడానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజేష్ మెహతా, కేఎంఆర్ ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిలిచిపోయిన నీటిని తరలించేందుకు శ్రీకారం



ఆత్మకూరు : గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి వాసవీ కాలనీ లోతట్టు ప్రాంతం కావడంతో నీటితో నిండి ఇండ్లలోకి నీరు చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ విషయాన్ని గమనించి కౌన్సిలర్ విజయభాస్కర్ రెడ్డి మంగళవారం జేసీబీ, కార్మికులతో వర్షపు నీటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. కాలనీ లోని అమరచింత రోడ్డులో కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి సాయిబాబా గుడి వరకు మూడు కల్వర్టు గతంలో ఉండేవని, అయితే అవి చాలాకాలం క్రితం కావడంతో భూమిలోకి కృంగిపోయాయి వాటి మీదనే సీసీరోడ్లు , కాలు వలు వేయడంతో నీరు ఇతర ప్రదేశాలకు వెళ్లకుండా నిలిచిపోయింది. ఈ కల్వర్టు ప్రదేశాలను గుర్తించి రెండు కల్వర్టుల ద్వారా నీటిని తరలించారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, చైర్మన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రైతులకు రూ.200 కోట్లు విడుదల చేయాలి

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి




పెద్దమందడి : అకాల వర్షాలకు పంట నష్టపోయిన పాలమూరు జిల్లా రైతులకు తక్షణమే రెండు వందల కోట్లు విడుదల చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం డీసీసీ కార్యదర్శి మొ గిలి సత్యారెడ్డితో పాటు పెద్దమందడి మండల కాం గ్రెస్ నాయకులతో కలిసి మోజర్ల, వెల్టూరు, గట్లఖానాపూర్, పెద్దమందడి, గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలు ధాన్యం కుప్పలు కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గత 15 రోజుల క్రితమే పంటలు కోసి ధాన్యం కల్లాలలో ఆరబెట్టి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభిం చకపో వడంవల్ల ధాన్యం తడిసి మొలకెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొలకెత్తిన ధాన్యం తూకం రాదని అలాంటి ధాన్యం అమ్మిన రైతుకు నష్టమే వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 20 వేల చొప్పున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటయ్య యాదవ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గట్టు మన్యం, నాయకులు శేఖర్ రెడ్డి, విక్రమార్క రెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ చేసుకోవాలి



ఆత్మకూరు : మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బుధవారం ఆధార్ అప్డేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ , సర్పంచ్ మాట్లాడుతూ.. తమ ఆధార్ కార్డులను అప్డేషన్ చేసు కోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ యుగంధర్‌రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ కోటేశ్వర్, రేచింతల సింగిల్విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, హిందు, ఆధార్ సిబ్బంది వంశీ ధర్ ,అక్బర్, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపాలని అధికారులకు వినతి



పెబ్బేర్ : ఆలయ భూమిలో అక్రమ నిర్మాణాలు ఆపాలని పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిళ్ళ కిష్టారెడ్డిపేట ప్రజలు, ఆలయకమిటీ స భ్యులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. బుధవారం డిప్యూటీ తాహసీల్దార్ విజయసింహ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులకు వినతిపత్రం అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన 337 సర్వేనెంబర్ లోని 9 ఎకరాల 36 గుంటల భూమి ఉందని దానిలో కొన్ని సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిని ఆపాలని అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కొందరు బడా నాయకులు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకుని నాలా అనుమతి లేకున్నా యదేచ్ఛగా నిర్మాణాలు చేపట్టడం సరైనది కాదన్నారు. అక్రమ నిర్మాణాలను ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇల్లులేని నిరుపేదలు చాలామంది ఉన్నారని అవసరమైతే వారికి స్థలాలను కేటాయించాలి కానీ ఆక్రమణ దారులు నిర్మాణాలు చేపట్టడం ఏంటని వారు అధికారులను ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు

పెబ్బేరు : పెబ్బేరులో మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ దంపతుల కుమారుడి వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. పురపాలక కేంద్రంలోని వల్లపు రెడ్డి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి చిన్నారెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు జి మధుసూదన్ రెడ్డి, మొగిలి సత్య రెడ్డి తో పాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రి స్వామి తో పాటు కౌన్సిలర్లు పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ జిల్లా
గురువారం 4 మే 2023

జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించండి

నవ తెలంగాణ -కందనూలు

జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య, కార్యదర్శి కాలూరీ శ్రీనులు డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. జర్నలిస్టులు చేస్తున్న నిరాహార దీక్షలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ, నాయకులు ఆంజనేయులు, పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకటేష్, నరసింహ, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



కల్వకుర్తి టౌన్ : మేడే వారోత్సవాలలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్ లో విద్యార్థులకు ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ మేడే వారోత్సవాలలో భాగంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గానుగ నూనె తయారు యూనిట్ ప్రారంభం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గొరిట గ్రామంలో గానుగ నూనె తయారీ కేంద్రాన్ని బుధవారం అదనపు డిఆర్డిఓ లక్ష్మీనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గోరిట గ్రామానికి చెందిన సుజాత తెలంగాణ గ్రూప్ పిఎం ఎస్ఎంఈ పథకంలో భాగంగా మంజూరైన రూ. 3,20,000 రూపాయలను యూనియన్ బ్యాంక్ తిమ్మాజిపేట బ్రాంచ్ లోను మంజూరు అయింది. దీంతో గొరిట గ్రామానికి చెందిన సుజాత గానుగ నూనె తయారీ యూనిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ ,డిపిఎం అరుణా దేవి, ఏపీఎం శ్రీహరి, సీసీ మంగమ్మ ఉన్నారు.

విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో వేసవి కాలం పురసరించుకొని గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులకు ఊరుకొండపేట శ్రీ హరి హర జ్ఞాన క్షేత్ర దేవాలయం లో వేసవి శిక్షణా శిబిరంను గ్రామ సర్పంచ్ దండోధ్యర్ బుధవారం ప్రారంభించారు.కార్యక్రమంలో చాలీసా పారాయణము ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి అరెడ్ల అశోక్ రెడ్డి, సహాయకులు సాయిరెడ్డి, అనిల్, నరసింహ రెడ్డి, ఆలయ పూజారి రాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు కల్పించండి

నవతెలంగాణ - కొల్లాపూర్

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు ఫారం సిక్స్ ద్వారా దరఖాస్తు చేసేలా రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సహకరించాలని కొల్లాపూర్ ఆర్డీవోవి హనుమాన్ నాయక్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలోకొల్లాపూర్ నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో మండలాల తహసీల్దారులతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకమైన తాజా ఓట్ల జాబితా నమోదు మార్పులు చేర్పుల తయారు గురించి సూచనలు చేశారు.

వరి ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురుచూపులు

నవతెలంగాణ -అచ్చంపేట



వరి ధాన్యం అమ్ముకోవడం కోసం రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు వరి ధాన్యం అమ్ముకోవడానికి పది రోజులుగా మార్కెట్లోని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము అధికారులు వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మార్కెట్ యాడ్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వము మద్దతు ధర కూడా ప్రకటించలేదన్నారు. వరుసగా కురుస్తున్న అకాల వర్షానికి వరి ధాన్యం తడవకుండా కాపాడేందుకు రైతులు అనేక ఇబ్బందులు అవస్థలు పడుతున్నారని అన్నారు. మార్కెట్ యార్డులోనే వరి ధాన్యం కు వద్దనే రోజులుగా కాపలా ఉంటున్నారు. వర్షాలకు తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ...యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

నిఖిత రీ పోస్టుమార్టం రిపోర్టు బయటపెట్టాలి : ఎంఎస్ఎఫ్



అచ్చంపేట : అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న నగిళ్ళ నికిత మార్చి 6 న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.నిఖిత రీ పోస్టుమార్టం రిపోర్టు బయటపెట్టాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ డిమాండ్ చేశారు బుధవారం అచ్చంపేటలో మాట్లాడారు దాదాపు 57 రోజులు గడుస్తున్నా నిఖితది హత్యనా లేక ఆత్మహత్య తేల్చకుండా అధికారుల నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. నిఖిత మృతిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే మార్చి 17 న నిఖిత మృతి దేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించారని, దాదాపు 46 రోజులు గడుస్తున్నా రీ పోస్టుమార్టం రిపోర్టు ఎందుకు బయట పెట్టడం లేదన్నారు.ఎవరి వత్తిడి వల్ల అధికారులు మౌనంగా ఉన్నారని, నికిత మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒక మాదిగ బిడ్డ నిఖితను చంపిన పట్టించుకోని అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ,ఎంపీ, జెడ్పి ఛైర్మన్ ఎవరికి కొమ్ము కాస్తున్నారని ప్రశ్నించారు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని దౌర్భాగ్య స్థితిలో అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఎంపీ, జెడ్పి ఛైర్మన్ దళిత కుటుంబానికి అన్యాయం జరుగుతుంటే స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తాలూకా ఇంచార్జి పవన్, రాం ప్రసాద్, ప్రవీణ్, జగదీష్, ఉదయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టర్ కార్యాలయంకు వెళ్లిన వీవోఏలు

నవతెలంగాణ అచ్చంపేట

15 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బుధవారం నిర్వహిస్తున్న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాకు వెళ్లిన వివో ఏలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేశులు మాట్లాడారు వివోఏ లు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ,గత 15 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తుంటే.... ప్రభుత్వం స్పందించడం లేదని , ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వివోఏల సమస్యలు పరిష్కారం చేయకపోతే వీవోఏల పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పాండు, వివోఏలు సత్యనారాయణ ,సైదులు, పద్మ, సుమతి, భాస్కర్ ,నిరంజన్ ,మంజుల, రామావత్ శంకర్, సుమలత ,అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలకు న్యాయం జరిగేలా కృషి చేద్దాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

నవతెలంగాణ - కందనూలు

బాధితులకు న్యాయం, నిందితులకు శిక్ష పడేలా న్యాయాధికారులు, పోలీసులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూలు లోని జిల్లా కోర్టులో బుధవారం జిల్లా న్యాయాధికారులు, పోలీసు అధికారులతో కేసుల పరిష్కారానికి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కోర్టుల్లో 14310 కేసులు ఉన్నాయని, అందులో సివిల్ కేసులు 6591, క్రిమినల్ కేసులు 7719 కేసులు ఉన్నాయన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా పోలీసులు కృషి చేయాలన్నారు.జిల్లా న్యాయాధికార సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో పేదలు, నిరక్షరాస్యులు, ప్రైవేట్ లాయర్లను పెట్టుకునే స్తోమత లేనివారు ఈ సంస్థ నుంచి ఉచితంగా న్యాయ సహాయం పొందేలా అధికారులు పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లలో ఉచిత న్యాయ సలహాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్లో వారిగా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మూడు సంవత్సరాల నుండి నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన స్వరూప ఆమనగల్ కోర్టుకు బదిలీ అయ్యారని నాగర్ కర్నూల్ కోర్టులో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప, జూనియర్ జడ్జీ మౌనిక, డీఎస్పీలు వివిధ శాఖల అధికారులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటి బిల్లు కరెంట్ బిల్లును అధికారులు ఆన్‌లైన్లో నమోదు చేయాలి

నవతెలంగాణ-కందనూలు

ఇంటి బిల్లు కరెంట్ బిల్లును అధికారులు ఆన్‌లైన్లో నమోదు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరు వెంకట్రాములు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి బిల్లు కరెంట్ బిల్లును అధికారులు ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇస్తూ ఇండ్ల స్థలాలు ఉన్న ప్రతి వ్యక్తికి ఇండ్లు నిర్మించుకోవడం కోసం మూడు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ హామీని నెరవేర్చడంలో ఇంటి పట్టా సర్టిఫికెట్ ఉన్న వారందరికీ ఆన్లైన్లో సర్టిఫికెట్లు నమోదు చేసుకోవడం కోసం ఇంటి బిల్లు కరెంట్ బిల్లు జతపరచాలని నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగాచడం కోసం గతంలో ఉన్న బడ్జెటును ఈ సంవత్సరం 30 వేల కోట్లు కోత విధించి కూలీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు.పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైన సంవత్సరంలో ఇచ్చిన పనిముట్లు ఇప్పటివరకు మళ్లీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ అధ్యక్షుడు చింత ఆంజనేయులు కమిటీ సభ్యులు బాలస్వామి, కాశన్న, కృష్ణయ్య, వెంకటయ్య, బక్కన్న, సురేందర్ పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలి

నవతెలంగాణ- తెలకపల్లి

గ్రామాల అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న జేపిఎస్,ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శుల జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ అన్నారు .టీపిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె బుధవారం 6వరోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో టీపిఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ , పంచాయతీ కార్యదర్శులు, సరిత, లక్ష్మి, అనిత, కృష్ణవేణి,హేమలత, ఫర్జానాబేగం, అమరేందర్,కాసిం,చరణ్,సందీప్, పరుశురాం, యశ్వంత్, తిరుపతయ్య సుమలత మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వంగూరు జడ్పిటిసి కెవియన్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం వారి కి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మల్లేష్ యాదవ్, ప్రదీప్ రెడ్డి, అంజనేయులు, అల్తాఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీవోఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ -కందనూలు

వీవోఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని వివో ఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్ రమ డిమాండ్ చేశారు బుధవారం వంటా వర్పు కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఏల సంగం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ రాష్ట్ర కోశాధికారి సుమలత సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ,యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పర్వతాలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, రామయ్య, అశోక్ ,జిల్లా కార్యదర్శి గీత ,బీఎస్పి జిల్లా కార్యదర్శి రాంచందర్ పాల్గొన్నారు.



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి జిలకర బాలేశ్వరకు ఎలాంటి సంబంధం లేదు

- తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు
- నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

దళిత నాయకుల పై భేదాభిప్రాయాలను మోపి సంఘాన్ని విచ్ఛిన్నం చేసినా, వివిధ మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారాలు చేసినా తగు చర్యలు తీసుకుంటామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జే. బాలకృష్ణయ్య ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటయ్య, కార్యదర్శి ఏ. మహేంద్రా నాదులు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘానికి జిలకర బాలేశ్వరయ్యకు ఎలాంటి సంబంధం లేదని వారు ఈ సందర్భంగా తెలిపారు. గత 35 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం అచ్చంపేట డివిజన్ కమిటీలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అనేక పోరాటాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. అలాంటి నిక్కచ్చి, విభేదాలు లేకుండా తమ వంతు పాత్ర పోషిస్తున్న కొందరు దళిత నాయకులపై భేదాభిప్రాయాలు మోపి సంఘాన్ని విచ్ఛినం చేయదని అచ్చంపేట నియోజకవర్గం దళిత మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల తరపున హెచ్చరిస్తున్నామని వారు తెలిపారు.

కాన్పులో శిశువు చనిపోతే స్వీపర్ ను సస్పెండ్ చేశారు

నవ తెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాన్పు చేస్తుండగా శిశువు మృతి చెందింది. విచారణకు వచ్చిన రాష్ట్రస్థాయి అధికారులు స్వీపర్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. వివరాల ప్రకారం గత నెల 25వ తేదీన పదర మండలానికి చెందిన మంజుల అనే మహిళ కాన్పు కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చింది. ప్రసూతీ సమయంలో శిశువు మృతి చెందింది. వైద్య అధికారుల తప్పిదం, నిర్లక్ష్యం వల్లనే శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఆమెకు మద్దతుగా నిరసనలు చేశారు. స్పందించిన వైద్య విధాన పరిషత్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ జయరాం రెడ్డి విచారణకు వచ్చి స్వీపర్ నామాల కురువమ్మ ను సస్పెండ్ చేశారు.

డెలివరీ సమయంలో నిర్లక్ష్యం చేసిన వారి. పైన చర్యలు తీసుకోవాలి :

కానీ స్వీపర్ కురువమ్మ ను సస్పెండ్ చేయడాని కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు లక్ష్మీనారాయణ, పర్వతాలు , సుల్తాన్ లు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. 2001 లో నాగర్ కర్నూల్ జిల్లా కల్వకోలు గ్రామంలో నామాల బాలస్వామి అనే వ్యక్తిని అగ్రకులస్తులు గడ్డివాములో వేసి సజీవ దహనం చేశారు. బాధిత కుటుంబానికి సాయం చేయాలని ప్రజాసంఘాలు ,కుల సంఘాలు, ఉద్యమాలు చేయడం వల్ల ప్రభుత్వ స్పందించి నామాల బాలస్వామి భార్య కురువమ్మకు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్ పోస్టు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రసూతి సమయంలో నిర్లక్ష్యం చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలి. కానీ స్వీపర్ పైన చర్యలు తీసుకోవడం పట్ల కుల నిర్మూలన పోరాట సంఘం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో సరిపోను వైద్యులను, సిబ్బందిని నియమించాలని, నల్లమల్ల ప్రాంతంలోని ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గాన్ని ఒక రోల్‌మోడల్‌గా తయారు చేయాలి

- డల్లాస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రవాసాంధ్రుల ఆవబావాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాలి. ఎన్ఆర్ఐగా ఉండి సేవలు చేసిన మీరు శాసన సభలో అధ్యక్ష... అనే స్థానానికి చేరుకోవాలి. డబ్బుకు విలువ పెరిగి మనిషికి ప్రాధాన్యత తగ్గుతున్న సమయంలో రాజకీయ విలువలను కాపాడాలి. మీ చేతుల మీదుగా కల్వకుర్తి ఒక రోల్‌మోడల్‌గా రూపు దిద్దుకోవాలి.మీరు తలుచుకున్న విద్య వైద్యం ఉపాధి సౌకర్యాలు ప్రతి ఒకరికీ అందాలి. అప్పుడే మన జీవిత కల నెరవేరుతోందని ప్రముఖ ఎన్ఆర్ఐ రఘు సుంకిరెడ్డిని డల్లాస్‌లో ఉండే ప్రవాస భారతీయులు ఆయనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఆశీర్వదించారు. శనివారం అమెరికాలోని డల్లాస్ టెక్సాస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ఆయనకు ఆత్మీయ సమ్మేళనం జరిపి ఆలింగనం చేసుకున్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా పేదులకు విద్య, వైద్యంతో పాటు యువతకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు పట్ల ఆయనను అభినందించారు. రఘు సుంకిరెడ్డి కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా పోటీచేస్తే... ఆయనకు ఎన్ఆర్ఐల సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు బరోసా ఇచ్చారు. ప్రతి ఒకరూ రఘు సుంకిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలో విలువలు కాపాడాలని వారు పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా ప్రముఖ ఎన్ఆర్ఐలు జితెందర్‌రెడ్డి, శ్రీధర్, నరేందర్, బంగార్‌రెడ్డిలు అనేక విశాయాలు ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.





ఎదిన కొద్ది ఒదుగుతూ...

తమ్ముడు రఘు సుంకిరెడ్డి ఎదిగిన కొద్ది ఒదిగిన తీరు మనలను ఉత్తేజ పరుస్తోంది. మేము మొదటి నుంచి గమనిస్తున్నాం.మంచి క్వాలిటీ ఉన్న వ్యక్తులలో మొదటి స్థానంలో నిలుస్తారు రఘు.నాన్ ప్రాపిట్ ఆర్గనేజేషన్‌లలో అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఇప్పటికే అనేక సేవలు చేస్తున్న ఆయన ఎమ్మెల్యేగా గెలిచి దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని వారు అకాంక్షించారు. చిట్టయ్య దొరగా పేరున్న ఆయన తండ్రికి సైతం దానం గుణం ఉండేదని సేవ దృక్పదం వారి వంశపారంపర్యంగా వస్తోందన్నారు. ఎదిగిన కొద్ది ఒదిగి ఉండే రఘు సుంకిరెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని వారు ఆకాంక్షించారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ- కొల్లాపూర్

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. నాగర్కర్నూల్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ బుధవారం మేడే వారోత్సవాలలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలో బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు బైక్ ర్యాలీని సిఐటియు నినాదాలు చేస్తూ పట్టణంలో తిరిగారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు, అడ్డాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించామని, భవిష్యత్తులో ఉద్యోగులు, కార్మికులు పోరాటా లకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం. హమాలి సంఘం అధ్యక్షులు బసవలింగం, బాలయ్య, సివిల్ సప్లై హమాలీ సంఘం అధ్యక్షులు బురాన్, కురుమయ్య, హమాలి సంఘం నాయకులు బాలు, ఆర్కే, కురుమయ్య, మధు, శ్రీనివాసులు, సత్యనారాయణ, గోపాల్, లింగస్వామి, రమేష్, కిష్టయ్య రాజు రాఘవేంద్రలి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుందజేత

పెంట్ల వెల్లి : మండల పరిధిలోని వెంకల్ గ్రామానికి చెందిన బంకలి ఈశ్వరమ్మ భర్త బాలకిష్టిలకు మల్లేశ్వర,వెంకల్ సర్పంచ్ తిరుపతి నాగరాజు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు అండ అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తునందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న కుటుంబం సర్పంచ్ నాగరాజు ,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ దాడులు



అచ్చంపేట రూరల్ : నిషేధిత నాటు సారా తయారు చేసే వారిపై దాడులు చేసి ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై బాలరాజు తెలిపారు. బుధవారం అచ్చంపేట మండలంలోని రంగా పూర్, బుడ్డ తండా గ్రామాలలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ పార్టీ, లోకల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించి నాటు సారాయికి ఉపయోగించే 15 లీటర్ల నాటు సారా, 90 కిలోల నల్ల బెల్లం, 30 కిలోల ఆలం స్వాధీనం చేసుకున్నామని అలాగే 520 లీటర్ల బెల్లం పానకాని అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. కమల, చాంది అని ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి అచ్చంపేట తహసిల్దార్ కృష్ణయ్య ముందు బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో పోలీస్ సిఐ అనుదీప్, అచ్చంపేట ఎస్సై గోవర్ధన్, సిద్దాపూర్ ఎస్సై గురు స్వామి, జిల్లా టాస్కోర్స్ సిఐ పరమేశ్, జిల్లా టాస్కోర్స్ ఎస్సై అరుణ, ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ మరియు పోలీస్ శాఖ, ఆప్కారి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న ఎంజెఆర్

- బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలె లక్ష్మయ్య

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న గొప్ప నాయకుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి అని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలె లక్ష్మయ్య అన్నారు. బుధవారం ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామంలో ఒంటరి వృద్ధ మహిళ పులిమామిడి పోచమ్మ గురించి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పోలె లక్ష్మయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి వివరించారు.

వెంటనే స్పందించిన ఎమ్‌జేఆర్

ఇంటిపై కప్పుకు కావల్సిన రేకులు, పైపులు, ఇతర సామాగ్రికి రూ.10వేల ఆర్థిక సాయం ఇప్పించడం జరిగిందని తెలిపారు. నిరుపేద ఒంటరి వృద్ధ మహిళ ఇంటికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ఎమ్ జే ఆర్ కు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యనాయకులు అందరు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పోలే లక్ష్మయ్య, నాయకులు రఘుమా రెడ్డి, రామ్ రెడ్డి, లింగారెడ్డి, దార కృష్ణ, కె.యాదగిరి, కె.చెన్నారెడ్డి, సి.జైపాల్ రెడ్డి, కే.దేవేందర్, పి.యాదయ్య, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసి అందజేత



నవతెలంగాణ - తిమ్మాజీపెట

మండలంలోని గొరిట గ్రామానికి చెందిన 8 ఏళ్ళ ధనుష్ కుమార్ అనే బాలుడి గుండెకు చిన్న రంధ్రం ఏర్పడ్డది వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్స్ సూచించడంతో వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆపరేషన్ చేయించుకోలేదు. గ్రామానికి చెందిన పార్టీ నాయకులు గౌరవ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోయారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి డాక్టర్స్ తో మాట్లాడి ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,00,000 లక్షల రూపాయల ఎల్ ఓ సి లెటర్ మంజూరు చేయించి బుధవారం బాలుని కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురళీ రెడ్డి ఉన్నారు.

ఆడకూతుర్ల వివాహాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీలో కావలి యాదయ్య కూతురు దీపిక వివాహానికి ,కొత్త జంగయ్య కూతురు మాధవి వివాహానికి,. గోబరియా కూతురు సునీత వివాహానికి10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనాయకులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఇస్తారయ్య, ఎన్నం కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కావలి విష్ణు, ప్రభాకర్, యాదయ్య, చుక్క మల్లేష్, కావలి రాజు, మల్లయ్య, రవి,రాములు, నర్సింహులు, నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం



గట్టు : మండలంలోని మల్లంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం జెడ్పీటీసీ బస్సు శ్యామల హను మంతు నాయు డు ప్రారంభించారు. అనంతరం ఆమె మా ట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపావతి కిష్టప్ప, తిమ్మప్ప, ఉప సర్పంచ్ లక్ష్మన్న, వైద్య సిబ్బంది గ్రామస్తులుపాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



గట్టు : మండలంలోని రాయపురం గ్రామంలో వెలసిన గ్రామదేవత పెద్దమ్మతల్లి దేవర సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్, ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ రంగస్వామిలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఎలాంటి చెడుగాలి సోకకుండా గ్రామంపై ఎలాంటి నరదృష్టి తగలకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుందని పేర్కొ న్నారు. గ్రామంలో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండూ నూరేళ్ల జీవించాలని మన స్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ, సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ రంగస్వామి, బీఆర్ఎస్ యువనాయకులు గోవిందు, సిద్ధా నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నారాయణపేట టౌన్ : జిల్లా వ్యాప్తంగా నెలలో మొదటి బుధవారం సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకూ.. బుధవారం ప్రజలకు, పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు, కాలనీలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల చూ పే మోసపూరిత ఆశలు గిఫ్టులు వచ్చాయని, లక్కీ డ్రాలో గెలుపొందారని ,ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, ఇతర వస్తువులు దొరుకుతున్నాయని ఈ విధంగా మోసాలకు పాల్పడుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని పోలీసులు అవగాహన కల్పించారు. ఫోన్ చేసి కస్టమర్ కేర్ వాళ్ల ఏదైనా లింక్స్ ద్వారా కానీ ఫోన్ కాల్ లో గానీ మీ బ్యాంక్ వివరాలు అడిగిన ఏదైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా వాళ్ల సైబర్ మోసగాళ్లని గుర్తించాలన్నారు.గూగుల్లో కంటికి కనిపించిన ప్రతీది నమ్మవద్దని, తెలి యని వ్యక్తులు ఫోన్ కాల్ చేసి బ్యాంకు వివరాలు అడిగినచో తెలుపరాదని సూచించారు. అపరిచిత వ్యక్తులు క్యూ ఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనచో 1930కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కొనసాగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ



ఊట్కూర్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర క్రీడప్రాదికార సంస్థ ఆదేశాల ప్రకారం.. జిల్లా యువజన క్రీడాల శాఖ నారాయణపేట ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం బుధవారంతో మూడు రోజులకు చేరుకుంది ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారుడు జగదీష్గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా శిబిరం ఈ నెల 31 తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు , క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం హర్షణీయం



ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించడం హర్షణీయమని గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు పరిచిన ఐదు లక్షల బీమా గీతా కార్మికులకు ఎంతగానో సహకరిస్తుందన్నారు.గీతా కార్మికుల శ్రేయస్సు కోసం గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా సీఎం కేసీఆర్ ఇలాంటి పథకాలు అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గౌడ సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో , తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి జగదీష్గౌడ్, మండల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



ఊట్కూర్ : కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని సమస్తాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను పోలీస్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కనీస వేతనం చెల్లించాలని వినతి

ధరూర్ : ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద, ఆరోగ్య బీమా , గుర్తింపు కార్డులు యూనిఫామ్, ఆన్లైన్ మీటింగ్ రద్దు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించి జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహన్కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సంఘం జిల్లా కన్వీనర్ గొంగల రంజిత్ కుమార్ , ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మదా, సీఐటీయూ అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి , జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి , తిమ్మప్ప , తిరుమలేశు, సురేష్, చంద్రములు, మహేంద్ర , భాష , వెంకటరామయ్య ,జావేదు, షబానా సౌమ్య , అలివేలు , నవీన తదితరులు పాల్గొన్నారు.



బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

- వీరశైవ కళ్యాణ మండపానికి భూమిపూజ



ధరూర్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి , సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ది పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని రాజ వీధి వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వీరశైవ సంఘం కళ్యాణ మండపం,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కొబ్బరి కాయకొట్టి భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల లబ్ది పొందే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్తో ప్రత్యేకంగా నిధులు కేటాయి ంచుకొని ప్రతి గ్రామంలోని పేదలు వివాహ, శుభ కార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల పట్టణంలో కులసంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. వీరశైవ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే, చైర్మన్, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా వీరశైవ సంఘం అధ్యక్షుడు, నాయకులు ఎమ్మెల్యే, చైర్మన్లకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజ య్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు , ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, వీరశైవ సంఘం అధ్యక్షుడు ఎం.పీ రమేష్ బాబు, వీరశైవ సంఘం నాయకులు, మహిళలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలి

- ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ



నర్వ : మక్తల్ నియోజకవర్గం ఉమ్మడి నర్వ మండలంలోని చిత్తనూరు గ్రామంలో, ఉమ్మడి మక్తల్ మండలంలోని హిందూపూర్ గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు ఉచ్చోల్ల రామ చంద్రయ్య, మహాదేవ్, బండారి మల్లేష్లు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలీలో 15న చలో మక్తల్సభను విజయవంతం చే యాలని మండల రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో చిత్తనూరు, హిందూపూర్ లలో ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. చిత్తనూరులో ఏర్పాటు చేసే ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీ వల్ల మన్యవాగు,ఊకశెట్టి వాగు రామన్ పాదు జలాలు కలుషితం కావడంతో పాటు హిందూపూర్లో ఏర్పాటు చేసే కెమికల్ ఫ్యాక్టరీ వల్ల కృష్ణానది మొత్తం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందన్నారు. మక్తల్ నియోజక వర్గంలో రెండు కెమికల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల జీవన మనుగడకు ముప్పు కలిగించడం జరుగుతుందన్నారు. ఒకవైపు తెలంగాణ ఏర్ప డితే పూర్తి ఆయకట్టుకు నీళ్లిస్తామని చెప్పి మరొకవైపు నీళ్లన్ని కంపెనీ యజ మానులకు కేటాయిస్తూ రైతులకు సాగునీరు, తాగునీరు లేకుండా చేస్తున్నా రన్నారు. కోయిల్సాగర్, నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి తదితర ఎత్తిపోతల పథ కాలను పూర్తి చేయకుండా దక్షిణ తెలంగాణ పట్ల వివక్షతను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి పాలకులు ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి పెట్టుబడిదారుల ప్రయోజనాలను నెరవేరుస్తున్నారన్నారు.కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి, చిత్తనూర్, హిందూపూర్లలో ఏర్పాటు చేసె ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 15 న మక్తల్ లో నిర్వహించే ధర్నాలో నర్వ మండలంలోని రైతులు, ప్రజలు, మహిళలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉచ్చోల్ల మధు, కురుమూర్తి , బండారి లక్ష్మయ్య, చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే బండ్ల



ధరూర్ : గద్వాల నియోజకవర్గం గట్టు, కేటీదొడ్డి మండలంలో, గద్వాల పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలోని వివాహ మహోత్సవ వేడుకలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, గట్టు మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, కేటీదొడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్ తిక్కన, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, రాజేష్, శేఖర్, నారాయణ, కృష్ణ, ఆంజనేయులు, నర్సింహులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల

జోగులాంబ గద్వాల కురువ పల్లె, సద్దనొం పల్లె, మేకల సొం పల్లే, మన్నాపురం, తుమ్మలచెరువు,ఆలూరు, గట్టు,పాగుంట,డ్యాగ దొడ్డిలలో జరిగిన వివాహ వేడుకల్లో గొంగళ్ల రంజిత్కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు , కార్యదర్శి లవన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, విష్ణు,ప్రేమ్ రాజ్ రంగస్వామి, లక్ష్మన్న, చిన్న రాముడు, నేతన్న, ఆశన్న అంజి, భూపతి నాయుడు, దొడ్డన్న, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు..

మండలంలోని కోతుల గిద్ద గ్రామంలో పెద్దమ్మ, ఈదమ్మ , లక్ష్మమ్మల దేవర సందర్భంగా అమ్మవారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు ప్రేమ్ రాజ్,లక్ష్మన్న, రంగస్వామి,ఆశన్న,నేతన్న బలరాం నాయుడు వెంకట్రాముడు, జమ్మన్న, రామకృష్ణ రాము జమ్మన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నారాయణపేట టౌన్ : బాధిత పోలీసు కుటుంబానికి రూ.50వేల చెక్కును నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బుధవారం అందజేశారు. మద్దూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎండీ యూనస్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో అనారోగ్యం కారణాలవల్ల మృతి చెందగా భార్య ఎండీ షహినాష్ బేగం, కుమారుడు ఎండీ ఇలియాస్ లకు అడిషనల్ కార్పస్ ఫండ్ కింద రూ.50000ల చెక్కును నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు తన ఛాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ పరిస్థితులను స్థితిగతులను వారి పిల్లల విద్య అభ్యసం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటామని, వారి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ లాల్, బాధిత కుటుంబ సభ్యులు, ఎండీ షహినాస్ బేగం, కుమారుడు ఎండీ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో ముగ్గురి ఎంపిక



ధరూర్ : జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామాంతపూర్, బేగంపేట 1వ తరగతి లో ప్రవేశానికి లాటరీ పద్ధతిలో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం హాల్లో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఒకటో తరగతి ప్రవేశం కొరకు మొత్తం 5 మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో ముగ్గురు బాలురు లాటరీ పద్ధతిలో ఎం నాగేశ్వర్, ఎం అర్జున్ నాయక్ ,అఖిల్ నాయక్ మల్దకల్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఆర్. విష్ణువర్ధన్, వీ.నరేష్, శ్రీనివాసగౌడ్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం ఆర్.దిలీప్ కుమార్ ఏ.ఓ, పవన్, ఇమ్రాన్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి : సర్పంచ్





ఊట్కూర్ : బరువు తక్కువ ఉన్న పిల్లలకు బరువు పెరిగే విధంగా చూడాలని, పిల్లల తల్లులు ఇంటిదగ్గర ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి ఆహారం ఇవ్వాలని చిన్న పొర్ల సర్పంచ్ మాలి పటేల్ రవీందర్రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నపొర్ల గ్రామ రైతు వేదిక భవనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాల్లో భాగంగా అంగన్వాడీ సెంటర్ల సేవలు కార్యక్రమాలపై పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరై బాలామృతం బరువు తక్కువ ఉన్న పిల్లలకు గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ , అంగన్వాడీ టీచర్ సుజాత మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ద్వారా ప్రభుత్వం కల్పించే సేవలు కార్యక్రమాలపై పిల్లల తల్లులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు భోజనం ఇంటికి తీసుకుని వెళ్లకుండా అంగన్వాడీ సెంటర్లలోనే భోజనం చేయాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు బరువు పెరిగే విధంగా చూడాలని సూచించారు గ్రామంలో బాల కార్మికులు లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి బుధవారం అంగన్వాడీ సెంటర్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే మండలంలోని మొగ్దుంపూర్లోని అంగన్వాడీ సెంటర్ లో బరువు తక్కువ ఉన్న పోషణ లోపం ఉన్న పిల్లల పేరెంట్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత మాట్లాడుతూ బాలామృతం ప్లేస్ గురించి వివరించారు అనంతరం బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, అరుణ ,విద్యావతి , పిల్లల తల్లులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామంగా ఎంపిక కావాలి..

స్వచ్ఛ గ్రామంగా ఎంపిక కావాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో రైతు వేదిక భవనంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు నిర్మించుకొని వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. చెత్త ఎక్కడబడితే అక్కడ వేయరాదని, పొడి చెత్త.. తడి చెత్త వేరు చేసి గ్రామంలో చెత్త సేకరణ కోసం వచ్చిన వాహనంలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలిపటల్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఈసీ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.